
ABN ఆంధ్రజ్యోతి

# భారత్ - ఆఫ్రికా దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలి

● ఎస్వీయూ వీసీ నరసింగరావు ఆకాంక్ష

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : భారత్ - ఆఫ్రికా దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఎస్వీయూ వీసీ నరసింగరావు పేర్కొన్నారు. యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం గతంలో చేపట్టిన భారత్ - ఆఫ్రికా సంబంధాలు అంశంపై సదస్సులో సమర్పించిన పరిశోధనా పత్రాలకు సంబంధించిన పుస్తకాన్ని శనివారం వర్సిటీ శ్రీనివాసా ఆడిటోరియంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ నరసింగరావు మాట్లాడుతూ.. ఇరు దేశాల మధ్య శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాభివృద్ధిలో పరస్పర సహకారం ద్వారా యువతలో నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని చెప్పారు. ఆఫ్రికా దేశాలైన ఇథియోపియా, ఎడిత్రియా వంటి దేశాల్లో మన భారతీయులు ఎంతో మంది అధ్యాపకులుగా పనిచేయడం గర్వకారణమన్నారు. అలాగే ఆఫ్రికా దేశ విద్యార్థులు అనేక మంది మన దేశంలోని యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. పుస్తక సంపాదకులు బీవీ మురళీధర్, ప్రొఫెసర్ స్టాన్లీ జయకుమార్, ఉప సంపాదకులు డాక్టర్ ఐఎస్ కిషోర్, డాక్టర్ ఐ. సుబ్రమణ్యం, డాక్టర్ కెఎస్ కన్నన్, డాక్టర్ బి. నాగరత్నంరెడ్డి, వర్సిటీ కల్చరల్ అఫైర్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, డాక్టర్ కల్యాణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




సభలో మాట్లాడుతున్న ఎస్వీయూ వీసీ నరసింగరావు